RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006 9494220260

సంపుటి - 01 సంచిక - 223 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్ శుక్రవారం 5 ఏప్రిల్ 2024

### మళ్లీ అధికారంలోకి రాగానే

# వాలంటరీ వ్యవస్థపై తొలి సంతకం .!

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 04:** ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్నా కొద్ది రాజకీయాలు వాడీ వేడిగా తయారవుతున్నాయి. ఎవరి గెలుపు ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీని ఎలాగైనా ఓడించాలని ప్రతి పక్షాలు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడ్డ విషయం తెలిసిందే.ఈ కూటమి రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మర ప్రచారం చేపట్టింది.ఇక తాము చేసిన అభివృద్ధి ప్రజలు గమనిస్తున్నారని.. ఈ ఏన్నికల్లో ఒంటరిగానే పోరాడుతామని అధికార పార్టీ ముందుకు సాగుతుంది. అధికారంలోకి వచ్చిన తాము చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకువెళు _ంది వైసీపీ. ప్రస్తుతం సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర కొనసాగుతుంది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం జగన్. వివరాల్లోకి వెళితే..ఆంధ్రప్రదేశ్ లో మరో ఐదు వారాల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. అధికారం కోసం జగన్ ని ఎలాగైనా ఓడించాలని కూటమి.. పేదల ప్రజల అభ్యున్నతికి పట్టం కట్టాలంటే మరోసారి ఛాన్స్ ఇవ్వమని అధికార పార్టీ ప్రజల్లోకి వెళ్తున్నారు. ఈ క్రమంలోనే సీఎం జగన్ 'మేమంతా సిద్ధం బస్సు'



చేస్తున్న విషయం తెలిసిందే. ఈ యాత్రలో సీఎం జగన్ ఎక్కడికి వెళ్లినా జనం నీరాజనాలు పలుకుతున్నారు.. ఎక్కడ చూసినా జన సంద్రం కనిపిస్తుంది. తాజాగా నాయుడిపేటలో ప్రజా ప్రభంజనం ని ఉద్దేశించి సీఎం జగన్ ప్రసంగించారు. ఇది కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేందుకు జరుగుతున్న ఎన్నికలు కావు.. పేద ప్రజల అభ్యున్నతి, భవిష్యత్ నిర్ణయించే ఎన్నికలు. మీ ఓటు మీ భవిష్యత్ తరలాలపై ఆధారపడి ఉంటుంది.. ఏపీ అభివృద్ధి చేసే వారికా? ఏపీని దోచుకునే వారికా? నిర్ణయం మీదే అని అన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్ల వ్యవస్థ తీసుకువచ్చి ప్రతి గ్రామంలో ప్రజలకు ఎలాంటి కష్టం లేకుండా చూస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు కుట్ర బయట పెట్టుకున్నారు. వలంటీర్ల వ్యవస్థపై లేనిపోని ఆరోపణలు చేసి తన మనిషితో ఫిర్యాదు చేయించి పెన్షన్ల పంపిణీ అడ్డుకున్నారనినిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ప్రతి నెల 66 లక్షల మంది పెన్షన్లు అందుకుంటున్నారు. జూన్ 4 వరకు ఓపిక పట్టండి.. మళ్లీ మన ప్రభుత్వమే వస్తుంది. తొలి సంతకం వలంటీర్ వ్యవస్థపై చేసి ప్రతి ఇంటికి మళ్లీ సేవలందించే కార్యక్రమాన్ని చేపడుతాం అని సీఎం జగన్ ప్రకటించారు.

# రాక్షస పాలనకు

## చరమగీతం పాడుదాం.!

**ఆంధ్ర ప్రగతి కడప ఏప్రిల్ 04:** రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలన సాగుతోందని.. టీడీపీ కార్యకర్తలను చంపడం, హింసించడం, ఇబ్బందులు పెట్టడం అలవాటుగా మారిందని, ఈ ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు తాను ధైర్యంగా మీ ముందుకు వచ్చా..మనందరం కలిసి ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడుదాం.. అంటూ తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. రాష్ట్ర



వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె కడప జిల్లాలో పర్యటించారు. ఉదయం 11 గంటలకు కడప విమానాశ్రయానికి చేరుకున్న నారా భువనేశ్వరికి టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి వెళ్లి కడప పట్టణం 44వ వార్డులో కార్యకర్త వరద చెంద్రాయుడు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో చెంద్రాయుడు గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. చెంద్రాయుడు కుటుంబ సభ్యుల యోగక్షేమాలు ఆమె అడిగి తెలుసుకున్నారు. చెంద్రాయుడు చిత్రపటానికి నివాళు లర్పించారుఈ సందర్భంగా భువనేశ్వరిని చూసి చెంద్రాయుడు కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. వారిని ఓదార్చిన భువనేశ్వరి.. పార్టీ మీకు అండగా ఉంటుందని చెంద్రాయుడు కుటుంబానికి భరోసా ఇచ్చారు. అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. మండుటెండను సైతం లెక్కచేయని మీ అభిమానానికి నా నమస్కారాలు. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు రాత్రింబవళ్లు ఎలా కష్టపడ్డారో మీకు బాగా తెలుసు. మరో ఐదేళ్లు ఆయనే సీఎంగా కొనసాగి ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందేదో మీ అందరికీ ఇప్పటికే అర్థమై ఉంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీకి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. పైగా రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వలస వెళ్లిపోయాయన్నారు. యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఈ ఐదేళ్లలో చాలా కోల్పోయారన్నారు. ఈ వైసీపీ రాక్షస పాలనలో టీడీపీ కార్యకర్తలను చంపడం, హింసించడం, ఇబ్బందులు పెట్టడం అలవాటుగా మారింది. దాడులు చేసి అనేక మందిని హత్య చేశారు. ఇటువంటి రాక్షస పాలనలో తాను ధైర్యంగా ఇలా మీ వద్దకు వచ్చానంటే మీరున్నారనే నమ్మకమే కారణమన్నారు. రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో టీడీపీ కార్యకర్తలు సై అంటే సై అనేలా ముందుకొచ్చి నిజాన్ని గెలిపించాలి, టీడీపీ జెండాను ఎగరేయడానికి కృషి చేయాలన్నారు. చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రి చేసేందుకు అందరం కలిసికట్టుగా పోరాడుదాం అంటూ నారా భువనేశ్వరి పిలుపు నిచ్చారు.

## కమలాపురం ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు..!

ఆంధ్ర ప్రగతి కడప ఏప్రిల్ 04: వివేకానంద రెడ్డి హత్య కేసుపై కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. వివేకానంద రెడ్డి హత్య జరిగిన రోజు రక్తపు మరకలు తుడిచింది ఎర్ర గంగిరెడ్డి అనితెలిపారు.వివేకానంద రెడ్డితో



కలిసి యర్ర గంగిరెడ్డి ఒకే కంచం, ఒకే మంచంలో తింటూ స్నేహంగా ఉండేవారు%ొా%అటువంటి వ్యక్తి సాక్షాలను తారుమారు చేస్తూ ఉంటే అవినాష్ చూస్తూ ఉండిపోయాడని వెల్లడించారు కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి.వివేకానంద రెడ్డి బావమరిది శివ ప్రకాష్ రెడ్డి ఫోన్ చేస్తేనే అవినాష్ అక్కడికి వెళ్ళాడు%ొా%వివేకాకు ఎర్ర గంగిరెడ్డి అత్యంత సన్నిహితుడు కనుక రక్తపు మరకలు తుడిచే సమయంలో అడ్డుకోలేకపోయాడని వివరించారు. అక్కడికి వెళ్లి నిలబడినందుకే అవినాష్ పై ఆరోపణలు వచ్చాయి%ొా%అవినాష్ పై ఆరోపణలు చేస్తున్న వారికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి.

## చిన్నాన్న చివరి కోరిక కోసమే..

### వైయస్ షర్మిల భావోద్వేగం..!

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 04:** ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ రాష్ట్రంలోని అన్ని పార్టీలు దూకుడు పెంచాయి. వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు ప్రచారం ప్రారంభించి ప్రజల్లోకి దూసుకెళ్తున్నాయి.ఇప్పటికే దాదాపు అభ్యర్థులను అభ్యర్థులను కూడా ప్రకటించాయి. తాజాగా ఎన్నికల ప్రచార బరిలోకి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల దిగుతున్నారు. ఈ క్రమంలోనే గురువారం తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్లు స్వయంగా షర్మిల ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియా(ఎక్స్) వేదికగా భావోద్వేగ పోస్టు పెట్టారు. "దేవుడి దీవెనలతో, నాన్న ఆశీర్వాదంతో, అమ్మ ప్రేమతో, చిన్నాన్న చివరి కోరిక ప్రకారం ఎన్నికల ప్రచారానికి బయలుదేరుతున్నాను.. మీ రాజన్న బిడ్డను దీవించాలని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలను కోరుకుంటూ ఎన్నికల శంఖారావం పూరించనున్నాను. న్యాయం కోసం పోరాడుతున్న ఈ యుద్ధంలో మీ ఆశీస్సులు నాపై ఉంటాయని ఆశిస్తున్నాను" అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

## జగన్ పాలనలో రాష్ట్రం

# సర్వనాశనం.!



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 04:** ఐదేండ్ల జగన్ విధ్వంస పాలనలో ఏపీ సర్వనాశనం అయ్యిందని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోపించారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైసీపీ డీఎన్ఏలోనే శవరాజకీయం ఉందని.. తండ్రి, బాబాయ్ పేరు మీద ఓట్లు అడుగుతున్నారని.. అలాంటి పార్టీ కావాలా అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.కొవ్వూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో పాల్గొన్న చంద్రబాబు వైసీపీపై విమర్శల వర్షం కురిపించారుజగన్ విధ్వంస పాలన చేశారని.. ఏపీని సర్వనాశనం చేశారని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు వైసీపీ పాలనపై నిప్పులు చెరిగారు. రాష్ట్రాన్ని కాపాడుకోడానికే కూటమిగా జతకట్టామని తెలిపారు.వాలంటీర్ వ్యవస్థకు తాను వ్యతిరేకం కాదని .. కానీ ఒక ప్రభుత్వ వ్యవస్థ రాజకీయ పార్టీకి మద్దతు తెలపరాదని.. కేవలం ప్రజలకు సేవ చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి పెన్షన్ ఇచ్చే వీలు సచివాలయ సిబ్బందికి ఉందని.. అయినా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం పెన్షను ఇవ్వకపోతే తాము అధికారంలోకి రాగానే రూ. 4వేల పెన్షన్ ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎండలో సచివాలయానికి వెళ్లడం వలన ఒకరిద్దరు చనిపోయారని.. ఇలాంటి సంఘటనలు జరగకుండా పెన్షన్‌లు ఇవ్వాలని కోరారు.వైసీపీ నేతలు గొడ్డలితో ప్రజలను భయపెడ్తున్నారని.. ఫ్యాన్ గుర్తు తీసేసి గొడ్డలి గుర్తు పెట్టుకోవాలని జగన్‌కు సూచించారు. ఫ్యాన్‌ను ముక్కలు చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రైతు కూలీల ప్రస్తావన తీసుకొచ్చిన టీడీపీ అధినేత.. తాము అధికారంలోకి వస్తే రైతు కూలీలకు ప్రత్యేకమైన కార్పొరేషన్ పెట్టి వారిని ఆదుకుంటామని స్పష్టం చేశారు. అటు పేదప్రజలకు రెండు సెంట్ల భూమి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.



## టిడిపిలోకి రఘురామ..

### చంద్రబాబు హామీ.!

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 04:** ఏపీలో ఎన్నికలవేళ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. వైసిపి రెబల్ ఎంపీ రఘురామకు బిజెపి టికెట్ నిరాకరించింది. అనేక తర్జన భర్జనల తరువాత రఘురామ టీడీపీలో చేరటం ఖాయమైంది.తాజాగా ఆయన చంద్రబాబుతో భేటీ అయ్యారు. బీజేపీతో నర్సాపురం సీటు కోసం ప్రయత్నాలు చేసినా, ఫలించలేదు. ఫలితంగా రఘురామను టీడీపీ నుంచి అసెంబ్లీ సీటు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. అధికారంలోకి వస్తే ఇచ్చే పదవి పైన హామీ ఇచ్చారు.వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ ఎన్నికల్లో పోటీ చేయటం ఖాయమైంది. తొలి నుంచి ఆయన తన సిట్టింగ్ స్థానం నర్సాపురం పైనే ఆశలు పెట్టుకున్నారు. కూటమిలో తనకు తన సీటు ఇస్తారని ఆశించారు. కానీ, ఆ సీటు బీజేపీకి వెళ్లటంతో అక్కడ నుంచి పార్టీ సీనియర్ నేత శ్రీనివాస వర్మకు కేటాయించారు. ఆ తరువాత రఘురామ తనకు సీటు ఇప్పించాల్సిన బాధ్యత చంద్రబాబుపైనే ఉందని చెప్పుకొచ్చారు. దీంతో, టీడీపీ అధినేత చంద్రబాబు బీజేపీ ముఖ్య నేతలతో పలుమార్లు చర్చలు చేసారు. నర్సాపురం సీటు రఘురామకు ఇస్తే...ప్రత్యామ్నాయంగా మరో సీటు బీజేపీకి ఇచ్చేందుకు ప్రతిపాదించారు. నర్సాపురంలో తమ అభ్యర్ధి ని మార్చేందుకు బీజేపీ అంగీకరించలేదు. ఫలితంగా తాజాగా చంద్రబాబుతో రఘురామ భేటీ అయ్యారు.ఈ ఇద్దరి భేటీ సమయంలో చంద్రబాబు తన నిర్ణయం వెల్లడించారు. రేపు (శుక్రవారం) రఘురామ పాలకొల్లులో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరుతారు. రఘురామకు ఉండి నుంచి అసెంబ్లీకి పోటీ చేయించాలని చంద్రబాబు నిర్ణయించారు. తొలుత తాను పార్లమెంట్ కే పోటీ చేస్తానని రఘురామ చెప్పినా..తాజా పరిస్థితుల్లో చంద్రబాబు సూచన మేరకు ఉండి నుంచి పోటీకి సిద్దమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఉండి నుంచి టీడీపీ తమ అభ్యర్ధిని ప్రకటించింది. తాజా సమీకరణాల్లో భాగంగా అక్కడ అభ్యర్ధిగా ప్రకటించిన రామారాజుకు కూటమి అధికారంలోకి వస్తే ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రోజు భీమవరం రానున్న రఘురామ తన రాజకీయం పైన అధికారికంగా ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది.

# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

## శిల్పాకు సవాలు విసిరిన ఫిరోజ్

**-ఈ 40 రోజులు నాకు ఇవ్వండి 5 సంవత్సరాల మీకు ఇస్తా ఎన్ఎండి ఫిరోజ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 04:
నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డికి నంద్యాల టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అభివృద్ధిపై సవాలు విసిరారు .. నంద్యాలలో టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వైఎస్ఆర్సిపి ఐదు సంవత్సరాలు అభివృద్ధి చేయలేదన్నారు. ఇన్ని రోజులు నంద్యాల ప్రజలను విస్మరించి ఎలక్షన్లు వచ్చిన తరుణంలో నంద్యాల ప్రజలు గుర్తుకొచ్చారా అని ప్రశ్నించారు..? అభివృద్ధి అంటే తెలుగుదేశం , తెలుగుదేశం అంటే అభివృద్ధి అని తెలియజేశారు. ఫరూక్ హయాంలో ఎన్నో రోడ్లను కాలువలను వాటర్ ట్యాంకులను అనేక సౌకర్యాలు కల్పించామని మీరేం కల్పించారో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. వైఎస్ఆర్సిపి నాయకులు చెప్పే అబద్ధాలు అన్నిటిని ప్రజలు గమనిస్తున్నారని 2024 మే 13 న వాటన్నిటికీ ఓటుతో సమాధానం చెప్తారన్నారు. నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ ని వీడి టీడీపీలో చేరిన

## మీర్జాపురం గ్రామానికి చెందిన 12 కుటుంబాలు



ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఏప్రిల్ 04:
బనగానపల్లె తెలుగుదేశం కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలొ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో, టీడీపీ నాయుకులు చిన్నపురెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కండువా కప్పుకున్న కొలిమిగుండ్ల మండలం, మీర్జాపురం గ్రామానికి చెందిన రంగస్వామి, వెంకట నరసింహ నాయుడు, నరసింహుడు, కంభగిరి రాముడు, వెంకట రాముడు, పాండు, బాల ఆంజనేయులు, రాముడు, నారాయణ, దస్తగిరి తదితర 12 కుటుంబాలు వైసీపీ ని వీడి టీడీపీలోకి చేరడం జరిగింది. చేరిన నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి లేకుండా పోయింది, కేవలం చంద్రబాబు నాయుడు వలెనే రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని వైసీపీ ని వీడి టీడీపీలో చేరడం జరిగింది అని తెలిపారు. తెలుగుదేశం పార్టీతోనే సూపర్ 6 పథకాలతోనే ఆంధ్ర రాష్ట్రానికి నిజమైన సంక్షేమం వస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ .. మనమందరం కలిసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి గా చేసుకోని ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా టీడీపీ లో చేరిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుంది.

# కామ్రేడ్ సుగుణమ్మ మృతి పార్టీకి తీరని లోటు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 04:
కామ్రేడ్ ఆర్ సుగుణమ్మ మృతి సిపిఐ కి తీరని లోటు అని నంద్యాల సాయిబాబా నగర్ లో ఉన్న స్వామి రెడ్డి భవన్ (సిపిఐ కార్యాలయంలో) సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఏ సురేష్ మహిళా సంఘం నాయకురాలు సుశీలమ్మ సిపిఐ నాయకులు కరీముల్లా అజిస్ భాష మాబు కరీం రవీంద్ర రంగారెడ్డి బాలస్వామి తెలిపారు. అనంతరం పై నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలుగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శిగా ఉంటూ గత కొన్ని సంవత్సరాలుగాఅంగన్వాడీ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ అలుపెరుగని పోరాట యోధురాలు కామ్రేడ్ సుగుణమ్మ అని అన్నారు. నిన్న మధ్యాహ్నం రెండు గంటలకు తమ స్వగ్రామ్ అయినా డోన్ లో అనారోగ్యం వలన తుది శ్వాస విడవడం జరిగింది ఆమె మరణం సిపిఐ ఏఐటీయూసీ కి తీరని లోటు అని అన్నారు ఆ కామ్రేడ్ అనేక సంవత్సరాల నుండి ప్రజా కార్మిక సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ ఆ ప్రాంత వాసులలో ఒక గుర్తింపు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు అటువంటి నాయకురాలు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరణమని అన్నారు.

# వైసీపీ నుండి టిడిపిలోకి 10 కుటుంబాలు



ఆంధ్ర ప్రగతి రుద్రవరం ఏప్రిల్ 04:
రుద్రవరం మండలం ఆర్. కొత్త పల్లె గ్రామం కి చెందిన గంధం విష్ణు వర్ధన్ రెడ్డి,గంధం సురేంద్ర రెడ్డి,బండి వెంకట స్వామి రెడ్డి, పెద్ద నరసింహ రెడ్డి,బండి కేశల్ రెడ్డి, ఎద్దుల వెంకటేశ్వర్లు, గోవిందప్ప మరియు వీరి అనుచర వర్గం 10 కుటుంబాలు భూమా విఖ్యత్ రెడ్డి, భార్గవ్ రామ్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన భూమా విఖ్యత్ రెడ్డి ,భార్గవ్ రామ్.

# పింఛన్లు లబ్ధిదారులను ఇబ్బంది పెడితే సహించం

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 04:**
రాష్ట్రంలో పింఛన్లు పంపిణీ గ్రామ వార్డ్ సచివాలయం సిబ్బందితో పింఛన్లు తక్షణమే పంపిణీ చేయాలని సిపిఐ (యం యల్ )లెబరేషన్ పార్టీ నాయకుడు గాలి రవిరాజ్ అన్నారు నంద్యాల జిల్లా లోని వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని ఇలా ఇబ్బందులకు గురి చేస్తే సహించమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గాలి రవిరాజ్ మాట్లాడుతూ.. ఒకటో తారీకున గ్రామ వాలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేసేవారని అయితే ఎన్నికల కోడ్ ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఒకటో తారీకు రావాల్సిన పింఛన్లు ఇంత వరకు పంచలేక పోవడం వలన వృద్ధులు వికలాంగులు తీసుకుంటున్న వారు పింఛన్ వస్తూనే కుటుంబాలు గడిచే పరిస్థితి కొంతమందికి ఉందని అందులో ప్రధానంగా వృద్ధులు వికలాంగులు వితంతువులు దాని పై ఆధారపడి జీవిస్తు ఇబ్బందులు పడుతున్నారని వారి కుటుంబాలను దృష్టిలో వుంచికొని గ్రామ సచివాలయం ద్వారా పింఛన్లు పంపిణీ చేయాలని అదే విధముగా గ్రామ సచివాలయం దగ్గర టెంట్లు మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేసి



వికలాంగులు వృద్ధులు ఇబ్బందులు పడకుండా గ్రామ సచివాలయ సిబ్బంది మరియు అధికారులపై ఉందని వెంటనే గ్రామ సచివాలయంలో పింఛన్ల పంపిణీ చేసి వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలను ఆదుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఉచితాలు కాదు ఉపాధి కావాలి వనరులు సమ కూర్చాలి తప్ప అప్పుల అభివృద్ధి కాదని అధికార దాహం కోసం అప్పులు చేసి ఇవ్వడం కాదు అభివృద్ధి చేసి చూపాలి తప్ప అభివృద్ధి అంటే అప్పులు పెంచడం కాదని నికర మిగులను చూపి నైపుణ్యాని పెంచేలా చూపాలన్నారు. రైతే రాజు అంటూ రైతు కూలీల పొలాలను బీడులుగా మార్చే స్థాయికి తేవడం కాదని వ్యవసాయానికి పెద్ద పీటలను వేసేలా చర్యలు తీసుకోవాలని వారు హితువు పలికారు అభివృద్ధి అంటే ప్రభుత్వ పథకాలకు సొంత నిధులు వెచ్చించి ఇస్తున్నట్లు ఫోటోలు వేసుకొని పోజులు ఇవ్వడం కాదు ఆదాయ వనరులు పెంచి ప్రజా ధనం వృధా కాకుండా చూడాలే తప్ప ప్రభుత్వ ఆస్తులను తమ ఆస్తులుగా తాకట్టు పెట్టడం కాదాన్నారు. ప్రభుత్వ పథకాలకు వారి నాయకుల పేర్లు పెట్టడం కాదు వారికి ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా తమ సొంత ధనాని వెచ్చించి వారి నాయకుల పేర్లతో పేదలకు ఆ ఫలాలను అందించాలే తప్ప పన్నుల రూపంలో వచ్చిన ప్రజా ధనాన్ని తమ సొంత సొమ్ముగా భావించి తమ పేరున గొప్పలు గా చూపించడం అభివృద్ధి కాదని ప్రజల అవసరాలకు సద్వినియోగం చేసినప్పుడు దానిని అభివృద్ధి అంటారని రాష్ట్ర ప్రభుత్వానికి హితువు పలికారు.

# 31వార్డులో 21కోట్లరూపాయల సంక్షేమ అభివృద్ధి పనులు చేశాం

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 04:**
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 31వార్డు ములసాగరం లో కౌన్సిలర్ అనురాధ వార్డు ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించి మంచి చేసిన వారిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. పేద ప్రజలకు మంచి చేస్తే తెలుగుదేశం నాయకులకు ఎందుకు అంత కడుపు మంట25 సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలపై తెలుగుదేశం నాయకులు కోర్టులకు వెళ్తున్నారు. నంద్యాలలో పేద ప్రజలకు ఒక్క మంచి పనైనా తెలుగుదేశం నాయకులు చేశారా పదవులు అడ్డుపెట్టుకుని స్థలాలు ఆక్రమించిన ఘనత తెలుగుదేశం నాయకులది, చంద్రబాబు అధికారంలోకి



వస్తే మైనారిటీలకు 4% రిజర్వేషన్ తొలగిస్తారు. ప్రజలకు మంచి చేసి ఉంటే భయం ఎందుకు అన్ని పార్టీలతో పోతే ఎందుకుమున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నిసా, రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్ దేశం సులోచన, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్



,పామ్ షావలి, జెసిఎస్ కన్వీనర్ దాల్మిల్ అమీర్, , మాజీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ పుల్లమ్మ, వెంగల్ రెడ్డి,2వ పట్టణ అధ్యక్షుడు పున్న శేషయ్య,ప్రసాద్,శ్రీను ,బషీర్, షేక్ రఫీ,నూర్ ఖాన్ వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బనగానపల్లె పట్టణ ప్రాంతవాసుల కల త్వరలోనే నెరవేరబోతుంది.

**-ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమానికి అడ్డంకులు సృష్టించిన బీసీ జనార్దన్ రెడ్డి.**
**-హైకోర్టులో బీసీ జనార్దన్ రెడ్డి అతని అనుచరులకు బిగ్ షాక్.**





ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఏప్రిల్ 04:
బనగానపల్లె పట్టణం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు బనగానపల్లె నియోజకవర్గం శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు బనగానపల్లె పట్టణ ఇంటి పట్టాల విషయంలో హైకోర్టులో పేదప్రజల వైపు తీర్పురావడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. పేదలు పెత్తందారుల మధ్య జరిగిన ఈ న్యాయ పోరాటంలో దేవుడి ఆశీస్సులతో పేదలు గెలుపొందడం జరిగిందని చెప్పారు. బనగానపల్లె పట్టణంలో 1992 సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి సారథ్యంలో ఎస్ఆర్బిసి ప్రధాన కాలువ కెనాల్ కొరకు మట్టి కోసం భూములు కొనడం జరిగిందని భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం కూడా చెల్లించడం జరిగిందని చెప్పారు. ఎస్ ఆర్ బి సి కి సంబంధించినటువంటి భూములను రెవెన్యూ పరిధిలోకి తీసుకొని 2012 వ సంవత్సరంలో మొదటిసారిగా ఎమ్మెల్యే అయిన కాటసాని రామిరెడ్డి ఆనాటి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శంకర్ ఆధ్వర్యంలో పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆనాడే తెలుగుదేశం పార్టీ నాయకుడు బీసీ జనార్దన్ రెడ్డి పేదలకు ఇంటి స్థలాలు రాకుండా హైకోర్టుకు వెళ్లి భూ యజమానుల ద్వారా అడ్డు వేయడం జరిగిందని చెప్పారు. అనంతరం 2019 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన వైయస్సార్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 31 లక్షల మందికి ప్రభుత్వ ద్వారా ఇంటి స్థలాలు పేదలకు అందించడం జరిగిందని అందులో భాగంగానే బనగానపల్లె పట్టణంలో 3200 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వ భూమి అనువుగా ఉంటుందని ఉన్నతాధికారులు ఆ భూములను పరిశీలించిన తర్వాత ఇంటి స్థలాలు ఇవ్వాలని బనగానపల్లె పట్టణంలోని పేదల సొంతింటి కలను సహకారం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఇంటి పట్టాలు ఇవ్వాలని ఆలోచన చేస్తే మళ్లీ బీసీ జనార్దన్ రెడ్డి తన అనుచరులతో హైకోర్టులో స్టేటస్ కో తీసుకురావడం జరిగిందని చెప్పారు. ఆనాడు అడ్డుపడిన హైకోర్టులో కేసు ఈరోజు తీర్పు ప్రజాపక్షానా రావడం జరిగిందని చెప్పారు. ఎన్నికల కోడ్ అనంతరం అర్హులైన ప్రతి పేదవానికి ఇంటి స్థలాలు ఇవ్వడమే కాకుండా జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలు కూడా చేపట్టడం జరుగుతుందని ఇంకా అర్హులు ఉండి ఇంటి స్థలాలు రానీ వారికి కూడా ఎన్నికల కోడ్ అనంతరం ఇంటి స్థలాలు ఇచ్చి తీరుతామని చెప్పారు. పేదల పక్షాన హైకోర్టులో ప్రజల పక్షాన పోరాటం చేసిన ప్రభుత్వ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి కి, అలాగే జిల్లా కలెక్టర్ కి,జిల్లా రెవెన్యూ అధికారులకు, ఎస్ఆర్బిసి అధికారులకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి బనగానపల్లె పట్టణ ప్రజల తరపున బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విదంగా ప్రజలు పోలీసు లకు సహకరించాలి

-ఎన్నికలలో అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక.
-స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయం.
**- సుమారు 50 మంది సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ. : నంద్యాల టౌన్ డి.ఎస్.పి ఎన్.రవీంద్రనాథ్ రెడ్డి**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 04: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు, నంద్యాల టౌన్ డి.ఎస్.పి ఎన్.రవీంద్రనాథ్ రెడ్డి సూచనలతో 04 వ నంద్యాల సబ్ డివిజన్ లో గడివేముల పోలీసు స్టేషన్ పరిదిలోని సమస్యాత్మక గ్రామమైన పెసరవాయి నందు కేంద్ర సాయుధ బలగాలతో మరియు స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి అవగాహన కార్యాక్రమం నిర్వహించి గ్రామ ప్రజలు ఎటువంటి అల్లర్లుకు పోకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా పోలీసు వారికి సహకరించాలని మరియు శాంతిభద్రతలను కాపాడడానికి, ప్రజలకు భరోసా కల్పించేందుకు , రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పిస్తు కేంద్ర సాయుధ బలగాలు స్థానిక పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ఈ గ్రామాలలో ఉన్న ఇరు పార్టీల వారికి కౌన్సెలింగ్ ఇచ్చి ఎలక్షన్స్ ప్రశాంత వాతావరణం లో జరిగేలా కొన్ని సూచనలు ఇవ్వడమైనది. ఈ కార్యాక్రమం నందు నంద్యాల డి.ఎస్.పి ఎన్ .రవీంద్రనాథ్ రెడ్డి తో పాటు పాణ్యం ఇన్స్పెక్టర్ నల్లప్ప,గడివేముల ఎస్సై వెంకట సుబ్బయ్య, సిఆర్పిఎఫ్ ఆఫీసర్స్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ కి బిగ్ షాక్.. ఆమంచి రాజీనామా..!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 04: వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి ప్రకాశం జిల్లా ముఖ్య నేత ఆమంచి కృష్ణమోహన్ వైసీపీకి రాజీనామా చేశారు. తన భవిష్యత్తు కార్యాచరణను ఈనెల తొమ్మిదో తేదీన ప్రకటిస్తానని తెలిపారు. చీరాల వైసీపీ టికెట్ ఆశించిన ఆమంచి కృష్ణమోహన్ పర్చూరు వైసీపీ ఇంచార్జి పదవికి రాజీనామా చేశారు. ఐనప్పటికీ వైసీపీ చీరాల ను కరణం వెంకటేష్ కు కేటాయించింది. ఈ క్రమంలో మౌనంగా ఉన్న ఆమంచి. ఇటీవల కాలంలో చీరాలలో పలు ప్రాంతాల్లో వైసిపి టికెట్ ఆమంచి కేటాయించాలని కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పరిస్థితుల్లో వైసిపి నుంచి ఎటువంటి సానుకూలత కనిపించని సమయంలో ఆయన మంచి కృష్ణమోహన్ పార్టీకి రాజీనామా చేశారు. చీరాల నియోజవర్గం నుంచి ఇండిపెండెంట్ గా పోటీ చేయాలనే ఆలోచనతో ఆమంచి కృష్ణమోహన్ ఉన్నట్లు సమాచారం.

# కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన నియమ నిభందనలను తప్పనిసరిగా అమలుచెయ్యాలి.

**-నంద్యాల జిల్లాలో చెక్ పోస్ట్ లలో ,విజిబుల్ పోలిసింగ్ లో ముమ్మర తనిఖీలు.**
**-అక్రమంగా తరలిస్తున్న 91,00,000/- నగదు స్వాధీనం.**
**-నిస్పక్షపాతంగ ఎన్నికలు జరిగేలా శక్తి వంచన లేకుండా పనిచేయాలి.**
**-ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే పోలీసుల లక్ష్యం.**
**-జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 04: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని అన్నీ చెక్ పోస్ట్ లలో,విజిబుల్ పోలిసింగ్ లో జిల్లా పోలీసు అదికారులు మరియు సాయుద కేంద్ర బలగాలతో నిరంతరం ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు.అంతే కాకుండా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసు అదికారులు వారి సిబ్బందిచే ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహిస్తున్నరు.
ఈ సందర్భంగా నేడు తెల్లవారుజామున నంద్యాల జిల్లా డోన్ డి.ఎస్.పి వై.శ్రీనివాస రెడ్డి సూచనలతో బనగానపల్లె మండలం పసుపుల గ్రామం వద్ద 04వ తేదీన తెల్లవారుజామున 3 గంటల సమయంలో డ్రైవరు సయ్యద్.మహబూబ్ బాష బెంగుళూరు నుండి లారీని తీసుకొని వస్తుండగా సిఐ బనగానపల్లె వారి ఆధ్వర్యంలో ఎఫ్ ఎస్ టి టీమ్ మరియు సిబ్బందితో కలిసి తనిఖీచెయ్యగా ఒక బాక్స్ నందు నగదును గుర్తించడం జరిగింది.సదరు 91,00,000/- నగదుకు సంబంధించి సరియైన పత్రాలు చూపించనందున ఎన్నికల నిభందనల ప్రకారం పంచనామా ద్వారా స్వాదినం చేసుకొని వాటిని సంబందిత అదికారులకు అప్పగించడం జరిగింది.

# పెసల శ్రీనివాసులు 9 వ వర్ధంతి సందర్భంగా అన్న ప్రసాద వితరణ.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 04:** కీ.శే శ్రీ పెసల శ్రీనివాసుల మాజి శ్రీశైల దేవస్థానం చైర్మన్ (2005- 2007) గారి 9 వ వర్ధంతి సందర్భంగా వారి ధర్మపత్ని "శ్రీమతి శోభారాణి ,కుమార్తె శ్రీమతి నిఖిత,కుమారుడుశ్రీకాంత్ మరియు కుటుంబ సభ్యులు గురువారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించటం జరిగినది.రాష్ట్ర స్థాయి లో అర్యవైశ్యుల్లో చెరిగిపోని అభిమానాన్ని సంపాదించుకొని , అవసరమై వచ్చిన శత్రువునీ కూడ మిత్రునిలా భావించి వారి సమస్యను తన సమస్య గా భావించి ఎదురొడ్డి నిలబడే ధైర్యశాలి, ఎంతో మంది ఆర్యవైశ్యల మార్గదర్శకుడు అయిన కీ.శే. పెసల శ్రీనివాసులు శెట్టి వర్ధంతిని పురస్కరించుకుని మధ్యాహ్నం 12 గంటలకు నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి యందు రోగుల యొక్క సహాయకులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం భాగంగాశనగబేడల పాయసం, పులగం,బుడ్డలు చెట్ని ,పెరుగన్నం,షిమ్లా ఆపిల్స్ కుటుంభ సభ్యులు వితరణ చేయటం జరిగినది.



# నంద్యాలలో అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ నే.

**-నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 04:నంద్యాల పట్టణం 15 వ వార్డు ఎబినేజర్, కందాల వేణుగోపాల్ , నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వార్డు పర్యటన నిర్వహించి చంద్రబాబునాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో ఉన్న పథకాల గురించి వివరించడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ.. నంద్యాలను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీనే అని అధికార వైఎస్ఆర్సిపి పార్టీ తెలుగుదేశం పార్టీపై విషపూరితమైన ప్రచారం చేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వైఎస్ఆర్సిపి ఐదేళ్ల పాలనలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని సగం సగం రోడ్లు సగం సగం కాలువలు వేసుకుంటూ కాలం గడుపుతున్నారన్నారు. ప్రజలు వీటన్నింటిని గమనిస్తున్నారని మే 13 జరిగే ఎలక్షన్లలో వీటి అన్నిటికీ తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, కరీం, గోపాల్ రెడ్డి, గోపాలకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీసీ జనార్దన్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి బనగానపల్లి ఏప్రిల్ 04: బనగానపల్లె పట్టణంలోని ఖాజీవాడా నందు ముస్లిం మైనారిటీ నాయకులు అన్వర్ సాహెబ్ ఆహ్వానం మేరకు ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొని, మతపెద్దలను సత్కరించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పట్టణ మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొన్న నారా భువనేశ్వరి.



ఆంధ్ర ప్రగతి పాణ్యం ఏప్రిల్ 04: నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పాణ్యం నియోజకవర్గంలోని భూపనపాడు గ్రామంలోని కార్యకర్త బోయ శివ రాముడు కుటుంబాన్ని పరామర్శించి భరోసా పత్రాన్ని అందజేశారు.
ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గబిటీడీపీ అభ్యర్థి గౌరు చరితారెడ్డి, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గ్రూప్ అడ్మిన్లు జాగ్రత్తగా ఉండాలని సూచించిన పోలీసులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 04:** నంద్యాల 1 టౌన్ సిఐ సోషల్ మీడియా వారికి పత్రికా విలేకరులకు గ్రూపు అడ్మిన్ లను సమావేశపరిచి అవగాహన కల్పించారు. ఎలక్షన్ కోడ్ నిబంధనలు ప్రకారం సోషల్ మీడియాలో గాని వ్యక్తిగతంగా కించపరిచే విధంగా వ్యక్తుల మీద గాని పార్టీల మీద గాని కులాల మీద గాని కించపరిచే విధంగా రాస్తే గ్రూపులలో వస్తే గ్రూప్ అడ్మిన్ల బాధ్యత పోలీసు వారు సూచించారు. చట్టపరంగా వారిపైన కేసు నమోదు చేయబడుతుందని పోలీసులు తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉంది కావున గ్రూప్ లలో వ్యక్తిగత విషయాలకు పోకూడదని పోలీసులు సూచించారు. సోషల్ మీడియా వారికి జర్నలిస్టులకు గ్రూప్ అడ్మిన్ లకు పోలీసు వారు నోటీసులు ఇచ్చారు. సీనియర్ జర్నలిస్టులు జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు నంద్యాల ఖండే శ్యామ్ సుందర్లాల్ సోషల్ మీడియా తదితర పత్రిక విలేకరులు పాల్గొనడం జరిగింది.

# జగన్ రాక్షసపాలన అంతం కావాలి.. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి.

**-మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 04:** రాష్ట్రంలో జగన్ రాక్షసపాలన అంతం కావాలని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే పేదల జీవితాలు బాగుపడతాయని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.గురువారం సాయంత్రం టీడీపీ నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ కార్యాలయంలో 28 వార్డు వైసీపీ నాయకులు జానీ ఆధ్వర్యంలో వందలాది మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు బైరెడ్డి, ఫరూక్ ల సమక్షంలో టీడీపీలో చేరారు.ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నంద్యాల పేదప్రజలకు ఇంటి స్థలం, పక్కా గృహం అందాలంటే నంద్యాల ఎంపీ గా డా". శబరి, ఎమ్మెల్యేగా ఫరూక్ ను గెలిపించుకోవాలని కోరారు.జగన్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం అయిందని, ప్రజల ఆస్తులకు రక్షణలేదని, ఈ దోపిడీపాలన పోవాలని పిలుపు నిచ్చారు. ఫరూక్ మాట్లాడుతూ వందలాది మంది వైసీపీ ని వీడి టీడీపీలో చేరడం అభినందనీయం అని పార్టీలో చేరిన జానీతో పాటూ అందరికి సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు.

# పేదలకు పెత్తందార్లకు జరుగుతున్న యుద్ధంలో మంచి చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ వైపు నిలవండి.

## -ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 04:**
రాష్ట్రంలో పేదలకు పెత్తందార్లకు జరగునన్ను ఎన్నికల యుద్ధంలో మంచి చేసిన మీ బిడ్డ జగనన్నకు నంద్యాలలో ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డికి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డికి అండగా నిలవాలని మీ అందరి చల్లని ఆశీర్వాదాలు అందించాలని కోరారు. గురువారం నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలో వైసిపి నాయకుడు శీలం శివ నాగిరెడ్డి ఆధ్వర్యంలో శిల్పా రవిరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనస్వాగతం పలికారు.
ఈ సందర్భంగా శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ...వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 3సంవత్సరాల కాలంలో పెద్ద కొట్టాల గ్రామంలో 1కోటి 70 లక్షల అభివృద్ధి పనులను చేపట్టామని, భవిషత్తులో మరింత అభివృద్ధి చేపడతామని తెలిపారు. పట్టణాలలో మాదిరిగానే గ్రామాల్లో పార్క్ ల నిర్మాణం చేపట్టేందుకు, అలాగే గ్రామంలోని వాల్మీకి దేవాలయం కాంపోండ్ వాల్ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో సచివాలయం, ఆర్బీకే, నాడునేడు ద్వారా పాఠశాలల నిర్మాణాలు, విద్యుత్ స్తంబాలు, త్రాగునీటి సరఫరాకు 87 లక్షల వ్యయంతో నీటి సమస్య పరిష్కారం, జగనన్న ఇళ్ల నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాలను నిర్మించామని, అలాగే మౌలిక సదుపాయాలు, అర్హులైన అందరికి సంక్షేమ పథకాలను అందించామన్నారు. ఇంత మంచి చేసిన మీ బిడ్డ జగనన్నను, నంద్యాల ఎమ్మెల్యేగా, ఎంపీ గా పోటీ చేస్తున్న తమను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను ఒక్కసారి, రెండుసార్లు, మూడుసార్లు మోసం చేశారని, ఇక ప్రజలు నాల్గోసారి మోసం పోయేందుకు సిద్ధంగా లేరని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజల బాగోగులు తెలుసుకున్నామని, సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజా సేవలను సులభతరం చేశామన్నారు. ఇంటి వద్దకే అన్ని సంక్షేమ పథకాలను అందించే ఏర్పాటును చేపట్టామని తెలిపారు. అయితే చంద్రబాబు వాలంటీర్లపై కక్షకట్టి అవ్వాతాతలకు, దివ్యాంగులకు, వితంతువులైన అక్కా చెల్లెమ్మలకు పెన్షన్ అందించేందుకు అడ్డుపడి ఎన్నికల కమిషన్ కు ఫిర్యాధులు చేయించారని తద్వారా వీరంతా ఎండకు వెళ్లి పెన్షన్లు పొందేందుకు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారు. వాలంటీర్ వ్యవస్థ తిరిగి పునరుద్ధరించబడాలి అంటే ప్రతి ఒక్కరు వైఎస్సార్సీపీకి అండగా నిలవాలని, మద్దతు పలకాలని కోరారు. పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం చదువులు వద్దని కేవలం స్థితి మంతుల పిల్లలకే ఇంగ్లీష్ మీడియం చదువులు ఉండాలన్న దురుద్ధేశంతో చంద్రబాబు పేదలపై వివక్ష చూపారని ప్రజలు గ్రహించాలని తెలిపారు. రాష్ట్రంలో మీ బిడ్డ జగనన్న చేస్తున్న మంచి పనుల దృష్ట్యా ఎన్నికల్లో ఢీ కొట్టడానికి అనేక పార్టీలతో పొత్తులు పెట్టుకొని ఏకమై రావడాన్ని గ్రహించాలని, మంచి చేసిన జగనన్న ఎంత భలవంతుడో అర్థం అవుతుందన్నారు. వీరి ప్రమత్నాలను అందరం కలిసి చిత్తు చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రవికుమార్ రెడ్డి శివారెడ్డి రాయపు రెడ్డి, శంకర్ రెడ్డి (బుజ్జి )సర్పంచ్ వెంకట రాముడు నంది నాగేశ్వరరావు, బోరెడ్డి సర్వేశ్వర్ రెడ్డి,శీలం బ్రదర్స్, బొరెడ్డి బ్రదర్స్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర రెడ్డి,నంద్యాల మండల అధ్యక్షుడు, శెట్టి ప్రభాకర్, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ బసవేశ్వర రెడ్డి, శ్రీనివాసరెడ్డి వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పలువురు కలెక్టర్లు, ఎస్పీలకు పోస్టింగులు

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 04:**
అమరావతి: ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోన్న అంశంపై కొందరు జిల్లా ఎస్పీలు, కలెక్టర్లపై ఇటీవల ఈసీ బదిలీ వేటు వేసింది. ముగ్గురు ఐఏఎస్ లతో పాటు, ఆరుగురు ఐపీఎస్ లను బదిలీ చేసింది. వీరిలో ప్రకాశం ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి, చిత్తూరు ఎస్పీ జాషువా, అనంతపురం ఎస్పీ అన్బురాజన్, నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి, గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు ఉన్నారు. వీరి స్థానంలో కొత్తగా నియామకాలు చేపట్టింది. ఈ మేరకు ఎన్నికల సంఘం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా నియమితులైన అధికారులు ఈరోజు రాత్రి 8గంటల్లోగా ఛార్జ్ తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.
కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, అనంతపురం కలెక్టర్ వి.వినోద్ కుమార్, తిరుపతి కలెక్టర్ గా ప్రవీణ్ కుమార్, గుంటూరు ఐజీగా సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ప్రకాశం ఎస్పీగా సుమిత్ సునీల్, పల్నాడు ఎస్పీగా బిందు మాధవ్, చిత్తూరు ఎస్పీగా మణికంఠ చందోలు. అనంతపురం ఎస్పీగా అమిత్ బర్దార్, నెల్లూరు ఎస్పీగా ఆరిఫ్ హఫీజ్ లకు పోస్టింగులిచ్చింది.
ప్రభుత్వ పాఠశాల విద్యార్థిగా కొనసాగుతూ.. సివిల్ సర్వీస్ లో 36వ ర్యాంకు సాధించి ఐఏఎస్ అధికారిగా ఎంపికైన ఘనత బాలాజీ ది. 2020 కర్నూలు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు.

## రైల్వే కోడూరు అసెంబ్లీ అభ్యర్థిని మార్చిన పవన్ కల్యాణ్...


### అవనిగడ్డ జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 04:**
ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థిగా అరవ శ్రీధర్ పేరును జనసేనాని పవన్ కల్యాణ్ నేడు ప్రకటించారు. వాస్తవానికి రైల్వే కోడూరు అభ్యర్థిగా తొలుత యనమల భాస్కరరావు పేరును ప్రకటించారు. అయితే క్షేత్రస్థాయి నుంచి అందిన నివేదికలు, జిల్లా నాయకుల అభిప్రాయాలను పవన్ కల్యాణ్, ఇతర జనసేన అగ్రనేతలు పరిశీలించారు. రైల్వే కోడూరు నియోజకవర్గ జనసేన, టీడీపీ వర్గాలతో చర్చించిన పవన్... రైల్వే కోడూరు అభ్యర్థిని మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో అరవ శ్రీధర్ ను రైల్వే కోడూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థిగా ప్రకటించారు. అవనిగడ్డ జనసేన అభ్యర్థిని ప్రకటించిన పవన్ కల్యాణ్ అవనిగడ్డ శాసనసభ స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్ పేరును ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. అభ్యర్థి ఎంపికకు సంబంధించి పార్టీ ముఖ్య నేతలతో ఈరోజు పవన్ చర్చించారు. చర్చల అనంతరం బుద్ధప్రసాద్ అభ్యర్థిత్వానికి పవన్ ఆమోదం తెలిపారు. పాలకొండ అసెంబ్లీ స్థానానికి సంబంధించిన అభ్యర్థి పేరుపై రెండు రోజుల్లో నిర్ణయాన్ని ప్రకటిస్తారని జనసేన నేత హరిప్రసాద్ తెలిపారు. అభ్యర్థిగా ఎవరు ఉండాలనే అంశంపై పవన్ కల్యాణ్ పార్టీ నాయకులతో చర్చిస్తూ, అభిప్రాయ సేకరణ చేస్తున్నారని చెప్పారు. రైల్వేకోడూరు అభ్యర్థిగా యనమల భాస్కరరావు పేరును పవన్ ప్రకటించారని... అయితే, ఆయన అభ్యర్థిత్వంపై సర్వేల్లో సానుకూలత లేదని... మిత్రపక్షమైన టీడీపీ నుంచి కూడా అనుకూలత లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో అక్కడ అభ్యర్థిని మార్చాలని జనసేన నేతలు తమ అభిప్రాయాలను తెలియజేశారని... కొన్ని గంటల్లో రైల్వే కోడూరు స్థానం అభ్యర్థి మార్పుపై పవన్ నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

# భానుడి ప్రతాపం

## వాతావరణ శాఖ హెచ్చరిక..



**ఆంధ్ర ప్రగతి ఏప్రిల్ 04:** వేసవి తీవ్రత విపరీతంగా పెరిగింది. బయటకు వెళ్లాలంటేనే జంకల్సాని పరిస్థితి నెలకొంది. రోజురోజుకు రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. క్రమేణా వడగాల్పులు పెరుగుతున్నాయి. ఉక్కపోతతో జనం విలవిలాడుతున్నారు. రెండు రాష్ట్రాల్లో అధిక టెంపరేచర్లు నమోదవుతున్నాయి. ఈ సమయంలో వాతావరణ శాఖ తాజాగా అలర్ట్స్ జారీ చేసింది. అప్రమత్తంగా ఉండాలని సూచించింది.
వేసవి ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా ఎండతీవ్రతతో పాటు వడగాల్పులు మరింత పెరుగుతాయని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.
రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో 40 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. గురువారం 130 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉండగా, మన్యం జిల్లా కొమరాడలో తీవ్ర వడగాల్పులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం 253 మండలాల్లో వడగాల్పులు, 5 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తాయని పేర్కొంది. వివిధ జిల్లాల్లోని 59 మండలాల్లో వడగాల్పులు వీచగా, కడప జిల్లా వీరపునాయుని మండలంలో తీవ్ర వడగాల్పులు వీచాయి.వాతావరణశాఖ తెలంగాణ ప్రజలకు ఓ తీపి కబురు చెప్పింది. రాష్ట్రంలో త్వరలోనే వర్ష సూచన ఉందని, ఎండల నుంచి కొంచెం ఉపశమనం లభిస్తుందని వివరించింది. రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంటుందని ఆ తరువాత రెండు రోజులు 7, 8 తేదీల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నట్లు అధికారులు వివరించారు. ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# రాజ్యసభ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన ముగ్గురు వైసీపీ నేతలు

### ప్రమాణం చేసిన వైవీ, మేడా, గొల్ల బాబూరావు
### ప్రమాణస్వీకారం చేయించిన రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధన్కడ్
### 11కి చేరుకున్న వైసీపీ రాజ్యసభ సభ్యుల సంఖ్య



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 04:**
కొత్తగా ఎన్నికైన ముగ్గురు వైసీపీ రాజ్యసభ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాథ్ రెడ్డిలతో ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధన్కడ్ ప్రమాణం చేయించారు. వీరిలో వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి ఇంగ్లీష్ లో ప్రమాణం చేయగా... గొల్ల బాబూరావు హిందీలో ప్రమాణం చేశారు. కొత్త సభ్యులతో కలిపి ప్రస్తుతం రాజ్యసభలో వైసీపీ సభ్యుల సంఖ్య 11కు చేరుకుంది. ఈ క్రమంలో రాజ్యసభలో నాలుగో పెద్ద పార్టీగా వైసీపీ అవతరించింది. 97 మంది రాజ్యసభ సభ్యులతో బీజేపీ అగ్ర స్థానంలో ఉండగా... 29 మంది సభ్యులతో కాంగ్రెస్, 13 మంది సభ్యులతో టీఎంసీ రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ప్రమాణస్వీకారానికి ముందు మీడియాతో గొల్ల బాబూరావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్ రాజ్యసభలో దళితులకు అవకాశం కల్పించారని అన్నారు. సామాజిక న్యాయానికి జగన్ పెద్దపీట వేశారని కొనియాడారు. పేదల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.